:: "సుందరకాండ పఠనం" - ప్రారంభంలో - శ్రీ రామదాసు కీర్తన :: (27.07.2020)

01. పల్లవి : తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు !! !! తక్కువేమి !!

02. చరణం : ప్రక్కతోడుగా భగవంతుడు వర !
చక్రధారియై చెంతనె యుండగ !! !! తక్కువేమి !!

03. చరణం : ముచ్చు సోమకుని మును చంపిన యా !
మత్స్యమూర్తి మన పక్షమునుండగ !! !! తక్కువేమి !!

04. చరణం : సురల కొఱకు మందరగిరి మోసిన !
కూర్మావతారుని కృప మనకుండగ !! !! తక్కువేమి !!

05. చరణం : దురాత్మ కనకనేత్రుని ద్రుంచిన యా !
వరాహమూర్తి మనవాడై యుండగ !! !! తక్కువేమి !!

06. చరణం : హిరణ్యకశిపుని ఇరుచెక్కలుగా !
బరచిన నరహరి ప్రక్కనె యుండగ !! !! తక్కువేమి !!

07. చరణం : భూమి స్వర్గమును పొందుగ గొలిచిన !
వామనుండు మనవాడై యుండగ !! !! తక్కువేమి !!

08. చరణం : ధరలో క్షత్రియులను దండించిన !
పరశురాముడు మన పాలిటనుండగ !! !! తక్కువేమి !!

09. చరణం : దశగ్రీవుమును దండించిన యా !
దశరథరాముని దయ మనకుండగా !! !! తక్కువేమి !!

10. చరణం : ఇలలో యదుకులమందుదయించిన !
బలరాముడు మన బలిమై యుండగ !! !! తక్కువేమి !!

11. చరణం : దుష్ట కంసుని ద్రుంచినట్టి శ్రీ !
కృష్ణుడు మనపై కృపతోనుండగ !! !! తక్కువేమి !!

12. చరణం : కలియుగాంతమున గలిగెడు దైవము !
కల్కిమూర్తి మము గాచుచునుండగ !! !! తక్కువేమి !!

13. చరణం : రామదాసు నిల రక్షించెదనని !
ప్రేమతో పలికిన ప్రభువితడుండగ !! !! తక్కువేమి !!